



# దేవుడు నన్ను యెన్నడు విడువడు

సెరా- ఫిజి

నా పేరు సెరా, నేను ఫిజిలోని అందమైన దీవుల నుండి వచ్చాను. నేను ఫుల్టన్ అడ్వెంటిస్ట్ యూనివర్సిటీ కాలేజీలో రెండవ సంవత్సరం ఎడ్యుకేషన్ కోర్స్ చదువుతున్న విద్యార్థిని.

నా తల్లిదండ్రులు విడిపోవడం వలన, చిన్నప్పటి నుండి, నన్ను నేను పోషించుకోవలసి వచ్చింది. ఆధారపడటానికి ఎవరూ లేరు భద్రత లేదు. జీవితం నేను ఒంటరిగా పోరాడవలసిన యుద్ధంలా అనిపించింది. హై స్కూల్‌లో ఉన్నప్పుడు , నేను మద్యం మరియు ధూమపానం వైపు మొగ్గు చూపాను. అవి నాకు బాధను తప్పించుకునే మార్గాలుగా మారాయి, అది నాకు తెలిసిన ఏకైక ఓదార్పు. వారం వెంబడి వారం, మద్యం మరియు ధూమపానం అవే నా దినచర్యగా మారిపోయింది. పని చేయడం, జీతం పొందడం మరియు నా డబ్బునంతా నన్ను బాధించే విషయాలపై ఖర్చు చేయడం. నేను విడుదలపొందలేని చక్రంలో చిక్కుకున్నాను.

తాగి పడిపోయి ఉన్నప్పుడు, నా వద్ద ఉన్నదంతయూ దోచుకున్నప్పుడు నాకు మొదటి హెచ్చరిక వచ్చింది. అయినను ఆ సంఘటన కూడా మద్యం మరియు ధూమపానం నుండి నన్ను ఆపలేదు. నా జీవితాన్ని నాశనం చేసే అవే అలవాట్లకు తిరిగి వెళ్తూనే ఉన్నాను.

తరువాత కారు ప్రమాదం జరిగింది. నేను చనిపోయే దానిని. ఆ రాత్రి జరిగిన ప్రమాదం ప్రతిదీ మార్చివేసింది. నేను బ్రతకడం యాదృచ్ఛికం కాదు . ఆ ప్రమాదం నన్ను కాపాడటానికి ఒక హెచ్చరిక.

2018లో, నేను ఫుల్టన్ కాలేజీకి బిజినెస్ చదవడానికి వచ్చాను. కానీ సెవెంత్-డే అడ్వెంటిస్టులు వింత నమ్మకాలు పాటిస్తారని అనుకున్న నేను వాటిని ఆచరించలేక, నా ఉపాధ్యాయులతో వాదించాను. చివరికి, నా పాత జీవితానికి తిరిగి వెళ్లడం సులభం అని నేను అనుకున్నాను. అక్కడ నుండి నేను పారిపోయాను.

కానీ ప్రమాదం తర్వాత, నేను నిరాశలో మునిగిపోయాను. అపరాధ భావన మరియు ఆత్మహత్య ఆలోచనలు నన్ను ముంచెత్తాయి.

అయినప్పటికీ, ఆ నిరాశతో కూడిన సమయంలో  కూడా, ఒక చిన్న స్వరం "నువ్వు బాగానే ఉంటావు." అని పలకడం నాకు వినిపించింది. నాకు అప్పుడు తెలియదు, కానీ  అది పరిశుద్ధాత్మ దేవుని స్వరం అని ఇప్పుడు నేను నమ్ముతున్నాను. నేను ఎప్పుడూ నా బైబిల్ ని చదవడంగాని లేదా చర్చికి వెళ్లడంగాని చేయలేదు.  కానీ నేను ఎప్పుడూ ప్రార్థన చేస్తుండేవాడిని. ప్రార్ధనను ఆపలేదు. ప్రార్థన మాత్రమే నాకు మిగిలి ఉంది. చిన్నప్పటి నుండి నేను కలిగి ఉన్న ఏకైక నమ్మకం ఏదనగా అది – ప్రార్ధనను దేవుడు వింటున్నాడని మా ఆంటీ అంకుల్  ఇద్దరూ ఎడ్వెంటిస్టులు, వారు ఎల్లప్పుడూ నాకు దేవుని వెలుగును చూపించడానికి ప్రయత్నించే వారు.  నా  చిన్నతనంలో వారు మమ్మల్ని సెలవుల కోసం పాత ఫుల్టన్ కళాశాల క్యాంపస్కు ఆహ్వానించేవారు. దేవుని వాక్యాన్ని చదవమని  సున్నితంగా ప్రోత్సహించారు. కానీ వారు మమ్మల్ని ఎప్పుడూ బలవంతం చేయలేదు –

నా జీవితాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే, మా ఆంటీ అంకుల్  ఇద్దరూ, నా జీవిత ప్రయాణంలో ప్రాముఖ్యత గలవారు.  వారు విత్తనాన్ని నాటారు.

మొదట,  నా హృదయం కఠినంగా ఉన్నందుచేత, నేను ప్రతిఘటించాను.. ప్రజలు నన్ను "ఎడ్వెంటిస్ట్ వ్యతిరేకి" అని పిలిచేవారు. "బైబిల్లో శనివారం సబ్బాతు  అని ఎక్కడ ఉన్నది ?" అని నేను చెప్పినట్లు నాకు గుర్తుంది.

కానీ నెమ్మదిగా, బైబిల్ అధ్యయనాల ద్వారా, విషయాలు అర్థమయ్యాయి. ఒకరోజు, ఒక పాస్టర్, "యేసు రెండవ రాకడ గురించి నీకు ఏమైనా తెలుసా?" అని అడిగాడు. ఆ ప్రశ్న నన్ను కదిలించింది. అది ఒక మలుపు. నేను ప్రతిదీ భిన్నంగా చూడటం ప్రారంభించాను.

ఫుల్టన్ కాలేజీకి తిరిగి రావడం ఒక అద్భుతం లాంటిది. నా దగ్గర ఎటువంటి ప్రణాళిక లేదు, డబ్బు లేదు, నా స్కూల్ ఫీజు ఎలా చెల్లించాలో కూడా నాకు తెలియదు. నేను, "దేవా, నేను తిరిగి స్కూల్ కి వెళ్లాలనుకుంటున్నాను" అని అన్నాను. నేను ఫుల్టన్ కాలేజీకి తిరిగి రావడానికి ముందు రోజు, నా సోదరి మరియు ఆమె భర్త నా ఫీజు చెల్లించడానికి ముందుకొచ్చారు. వారు నాతో , "మీరు ఫీజు మాకు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. మీరు చదువు ప్రారంభించడానికి మేము సహాయం చేయాలనుకుంటున్నాము" అని చెప్పారు.

దేవుడు తలుపులు తెరిచాడు. కాలక్రమేణా, ఆయన నా చదువులకు అవసరమైన సదుపాయాలు కల్పించాడు, నాకు నాయకత్వ అవకాశాలను ఇచ్చాడు మరియు సత్యం

వైపు నన్ను నడిపించే వ్యక్తులను నా జీవితంలోకి తీసుకువచ్చాడు.

మరియు నా జీవితంలో అతి పెద్ద అద్భుతం జరిగింది. ? నేను బాప్తిస్మం తీసుకున్నాను. నేను దేవుణ్ణి అనుసరించాలని ఎంచుకున్నాను ఎవరో నన్ను బలవంతం చేయడం వల్ల కాదు, కానీ నేను సత్యాన్ని నాకై నేనే కనుగొన్నాను.

ఇది అంత సులభం కాదు. నేను వదిలిపెట్టిన నా పాత జీవితం కంటే ఆధ్యాత్మిక జీవితం కష్టం. కానీ అది విలువైనది.

ప్రపంచం నాకు శాంతిని ఇవ్వగలదని నేను మొదట తలంచాను. కానీ ఇప్పుడు దేవుడు మాత్రమే హృదయంలోని లోతైన అవసరాలను తీర్చగలడని నేను తెలుసుకున్నాను. నేడు, నేను నా బైబిల్ను మునుపటి కంటే ఎక్కువగా చదువుతాను, ప్రార్థనను ముఖ్యమైనదిగా తీసుకుంటాను మరియు నా కథను ఇతర విద్యార్థులతో, ముఖ్యంగా దేవుని ప్రేమ తెలియని వారితో పంచుకోవడానికి ప్రయత్నిస్తాను.

ఫుల్టన్ కళాశాల ఒక పాఠశాల కంటే ఎక్కువ. ఇది నాలాంటి విద్యార్థులు సత్యం, స్వస్థత మరియు వారి ఉద్దేశ్యాలను కనుగొనగల ప్రదేశం. ఇక్కడ, మేము వృత్తి, మనుగడల కోసం మాత్రమే కాకుండా పరలోక శాశ్వతత్వం కోసం కూడా సిద్ధమవుతున్నాము.

నేను ఇతరులతో ఒక సందేశాన్ని పంచుకోవలసి వస్తే , అది ఇలా ఉంటుంది: "దేవుణ్ణి ఎప్పుడూ వదులుకోవద్దు". మీరు పడిపోయినా లేదా దారి తప్పినా, తిరిగి లేవండి. దేవుడు మీరు వెళ్లాలని కోరుకునే దిశలోనే నడుస్తూ ఉండండి. ఆయన నన్ను ఎప్పటికీ వదులుకోడు. మరియు ఆయన నిన్ను కూడా విడిచిపెట్టడు.

2009 నాల్గవత్రిమాసం యొక్క పదమూడవ సబ్బాతు కానుకలతో కొంత భాగం ఫుల్టన్ అడ్వెంటిస్ట్ యూనివర్సిటీ కాలేజీ యొక్క కొత్త క్యాంపసును నిర్మించడంలో సహాయపడింది. సోలమన్ దీవులు మరియు వనువాటులోని పిల్లల ఆరోగ్య ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడానికి ఈ త్రిమాసం యొక్క మీ పదమూడవ సబ్బాతు కానుకలు ధారాళంగా సమర్పించ వలసినదిగా కోరుచున్నాము. మీకు మా కృతజ్ఞతలు.

మీకా తుయిమా కు, సెరా విల్సన్ చెప్పిన సాక్ష్యము